బుధవారం
డిసెంబర్ 10, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# తెల్కపల్లిలో జోరందుకున్న కాంగ్రెస్

## భారీ మెజారిటీ లక్ష్యంగా అడుగులు

- గత శాసనసభ ఎన్నికల్లో తెల్కపల్లి పట్టణంలో సమీప టిఆర్ఎస్ అభ్యర్థి పై 980 ఓట్లు అధికంగా వచ్చాయి.
- తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన కారణంగా అధికార పార్టీలో చేరికలు విశేషంగా పెరిగాయి.
- ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ చీరలు, పేదింటికి ఉచిత కరెంటు, మహిళా సాధికారత తదితర కార్యక్రమాల దృష్ట్యా లీడర్లు చేరడమే కాకుండా ప్రజల్లో సానుకూల వాతావరణం అంతకంతకు పెరిగింది.
- ప్రస్తుతం కాంగ్రెస్ బలపరిచిన కొమ్ము చంద్రశేఖర్ మంచితనం మాటతీరు కలుపుగోలుతనం ఎవరినీ నొప్పించకుండా మెలగడం తదితర మంచి లక్షణాలు కలిగిన స్వచ్ఛమైన వ్యక్తి కావడం వల్ల వివిధ పార్టీల నాయకులు అనేక పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరడం పెరిగిపోయింది.
- ముఖ్యంగా బిఆర్ఎస్ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన భారిగారి లక్ష్మణ్ తన నామినేషన్ ఉపసంహరించుకొని కాంగ్రెస్‌లో చేరి కొమ్ము చంద్రశేఖర్ ఉంగరం గుర్తు గెలుపు కోసం ముందుండి బాధ్యతగా పనిచేస్తున్నాడు.
- రెడ్డపాకుల బాబు, రెడ్డపాకుల ఆలీబాబ, రెడ్డపాకుల దేవయ్య తదితర బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరి కొమ్ము చంద్రశేఖర్ గెలుపు కోసం పనిచేస్తున్నారు.
- "జై జవాన్ జై కిసాన్" సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రిటైర్డ్ ఆర్మీ జవాన్ బండారు సుధాకర్ తన పూర్తి శక్తి సామర్థ్యాలను పెట్టి కొమ్ము చంద్రశేఖర్ గెలుపుకై ప్రత్యేక ఆకర్షణగా పనిచేస్తున్నారు.
- హైదరాబాద్‌లో స్థిరంగా నివాసముంటున్న స్థానిక రిటైర్డ్ వార్డన్ కొమ్ము కాశన్న స్వయంగా తెల్కపల్లికి వచ్చి తన చిన్న నాటి మిత్రులందరినీ కలిసి కొమ్ము చంద్రశేఖర్ మంచితనం సామాజిక స్పృహ, చేసే పనిలో చూపెట్టే శ్రద్ధ, పట్టుదల గురించి వివరిస్తూ శేఖర్ గెలుపు కోసం ఆశిస్సులతో కూడిన మద్దతు కూడగడుతున్నారు.





**కొమ్ము చంద్రశేఖర్**
కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తెల్కపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి

కాంగ్రెస్ పార్టీ నుండి ముందుగా సర్పంచి పదవికి నామినేషన్ వేసిన కొమ్ము ప్రకాష్, తుమ్మ నరసింహా, బండారు బాలరాజు తదితరులు తమతమ నామినేషన్‌లను ఉపసంహరించుకొని కొమ్ము చంద్రశేఖర్ మంచితనాన్ని గౌరవిస్తూ ఉంగరం గుర్తును చేతబట్టి శేఖర్ గెలుపు కోసం ముందుండి పనిచేస్తున్నారు. అది మాత్రమే కాకుండా స్థానికంగా వివిధ గ్రూపులుగా కనబడుతున్న కాంగ్రెస్ శ్రేణులు మొత్తం ఒక్క తాటిపైకి వచ్చి బ్రహ్మాండమైన మెజారిటీ కోసం కొమ్ము చంద్రశేఖర్ యొక్క ఉంగరం గుర్తు భుజాన వేసుకొని తమతమ ప్రచార విధానాలతో దూసుకుపోతున్నారు.

ముఖ్యంగా బలుస శ్రీరాములు, మొకురాల బాలగౌడ్, వారణాసి శ్రీనివాసులు, మామిళ్ళపల్లి యాదయ్య, టీచర్ పర్వతాలు, అతినారపు విజయలక్ష్మి బొమ్మసాని లింగయ్య, బొమ్మసాని రాములు, బతికె స్వామి, మామిళ్ళపల్లి శారద, కొమ్ము బాలరాజు, మైనారిటీ నాయకులు ఎండి షరీఫ్, ఎండి కుర్షిద్, ఎండి.ఫరీద్, మల్లెపల్లి వెంకట్ రెడ్డి రాజమహేందర్ రెడ్డి (కాలేజీ రాజు సార్), బోగరాజు శ్రీను, బాలస్వామి గౌడ్, కొత్తపల్లి అరుణ్ కుమార్ రెడ్డి తదితర సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు బలుస సతీష్, తుమ్మ రామకృష్ణ, కొమ్ము అనిల్, గడ్డమీది ఆంజనేయులు, కటిక శ్రీను, మామిళ్లపల్లి రాజు, కొమ్ము వినయ్, మల్లేష్ గౌడ్, వారనాసి రాజేష్, ఆర్.చక్రవర్తి, బారిగారి శివ, బొందల రమేష్, కొమ్ము ఎల్లస్వామి, అశోక్ గౌడ్, కుమ్మరి బాలస్వామి, బండారు బక్కయ్య, ఎండి.నిసార్, ఎండి.జిలాని, ఎండి.షరీద్, మహిళా నాయకురాళ్లు అందరూ ఏక పక్షంగా కొమ్ము చంద్రశేఖర్‌ను తెల్కపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా అత్యధిక మెజారిటీతో గెలిపించంకోవడం కోసం పోటాపోటీగా పనిచేస్తున్నారు.

ఇది మాత్రమే కాకుండా స్థానిక శాసన సభ్యులు డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి వేరువేరుగా తెల్కపల్లిని సందర్శించారు. ఆయా సందర్భాల్లో వారు మాట్లాడుతూ

15వ ఫైనాన్స్ కమీషన్ సిఫార్సుల ప్రకారం రాష్ట్రాలకు కేటాయించే నిధుల నుండి గ్రామ పంచాయతీలకు అందించే నిర్దిష్టమైన నిధులు, మరియు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ నుండి ప్రత్యేకంగా గ్రామ పంచాయతీలకు కేటాయించే నిధులతో పాటు గ్రామ పంచాయతీ పరిధిలో వసూలు చేసే పన్నులు, సుంకాలు, జరిమానాలు, ఆస్తుల లీజు మొత్తాలతో జరిగే గ్రామ అభివృద్ధి పనులతో పాటు తమతమ పరిధిలో ఉండే ప్రత్యేక నిధులు వెచ్చించి తెల్కపల్లి పట్టణ అభివృద్ధికి మరింతగా సహకారాన్ని అందజేస్తామని హామీలు ఇచ్చారు. అందుకోసం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కొమ్ము చంద్రశేఖర్ ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యంత భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

గ్రామ పంచాయతీ మరియు ప్రభుత్వ స్థలాలను రక్షిస్తానని, అక్రమ నిర్మాణాలకు అనుమతులు రద్దు చేస్తానని, దురాక్రమణలను అరికడుతానని, పశువుల సంతలో వసతులను మెరుగు పరుస్తానని, కూరగాయల సంతలో మరుగుదొడ్లు నిర్మిస్తానని, పరిశుభ్రమైన గ్రామాన్ని నిర్మించే క్రమంలో అవసరమైన చర్యలు చేపడుతానని, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా కొరకు శ్రమిస్తానని, కుక్కలు, పందులను కట్టడి చేస్తానని, అంగన్‌వాడీ సెంటర్లను, పాథమిక పాఠశాలలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతానని, గ్రంథాలయ పరిస్థితులను మెరుగు పరుస్తానని, గ్రంథాలయంలో నిరంతర విద్యుత్ కొరకు చర్యలు చేపడుతానని, బస్‌సాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా నిరంతర పారిశుద్ధ్య ం కొరకు చర్యలు చేపడుతానని, మురికి కాలువలను శాస్వత ప్రాతిపదికన నిర్మించడంతో పాటు చెత్త సేకరణ విషయంలో తగిన విధంగా చర్యలు చేపడుతులానని, ఆట స్థలాల ఏర్పాటు, గ్రామ దేవత గుడుల అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణ క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపడుతానని, గ్రామ అభివృద్ధి విషయంలో ఎప్పటికప్పుడు గ్రామ పెద్దలందరి సహాయ సహకారాలు, సూచనలు తీసుకుంటూ ముందుకు అడుగులు వేస్తానని నేను మాటిస్తున్నాను.

ఇట్లు
మీ కొమ్ము చంద్రశేఖర్ (ఎల్ఐసి శేఖర్)